

8

## విక్రయ కేంద్రాల ఆకస్మిక తనిఖీ


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం | 18 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 14





# పరిమితికి మించినా...

- ప్రైవేట్ వాహనాలకే నిబంధనలు ..
- ఆర్టీసీ బస్సులపై చర్యలు శూన్యం ..
- పరిమితికి మించి ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులు ..
- చోద్యం చూస్తున్న అధికారులు ..

## రైట్...రైట్...

6



## ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2

## 24 గంటల ఇసుక లారీల ఉగ్రరూపం

కొండపాక-కల్లూపల్లెల్లో

ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం...

ఎవరి అండతో ఈ దందా?

7





## పుష్కర స్నానాలకు వీలుగా గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధి

కలెక్టర్ బి.సత్య ప్రసాద్

2

## నాచుపల్లిలో పెన్ఎస్ఎస్ క్యాంప్

### విద్యార్థులకు బుక్స్ అందజేసిన జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ డా.నర్సింహా




కొడిమ్యాల, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు రెండవ రోజు కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బుక్స్,పెన్నులు జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ డా.నర్సింహా చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్,సంగీత,బొడ్డెల్లి భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి సహాయం



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకూరుపల్లికి చెందిన సాధవేని శేఖర్ గత నెలలో కూరగాయలు అమ్ముకొని తిరిగి వస్తూ ఉండగా బైకు అదుపుతప్పి కింద పడి తలకు తీవ్ర గాయాలు కోమాలోకి వెళ్ళాడు బాధితుడు కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని అతని క్లాస్మేట్ తమ వంతు సహాయంగా 5000 రూపాయలను బాధిత కుటుంబాన్ని పరామర్శించి తండ్రి సాధవేని ముత్తయ్యకి అందజేశారు.ఇంకెవరైనా తోచిన రీతిలో తమ వంతు సహాయం చేయాలని 94922486 06కు ఫోన్ పే చేసి పావన్న హస్తం అందించాలని తోటి క్లాస్మెంట్లు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి సురేష్ ,శ్రీనివాస చారి ,కొలకాని రమేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ రూపు రేఖలు మార్చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంది



ఎండపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

తెలంగాణ రూపు రేఖలు మార్చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంది,అని జన్మదిన వేడుకల్లో మండల అధ్యక్షులు సింహాచలం జగన్ అన్నారు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలో కేకు కట్ చేసి కెసిఆర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి,కేసీఆర్ అని,తెలంగాణ రాష్ట్ర సాధన నుండి నేడు సాధించిన తెలంగాణ అభివృద్ధి వరకు కెసిఆర్ అందించిన నాయకత్వం అద్భుతమని అది చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో శానబండ గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్,ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పాఠశాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో పాఠశాలల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర స్నానాలకు వీలుగా గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధి

### ధర్మపురి, రాయపట్నం, కోటిలింగాల పుష్కరఘాట్లను పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

గోదావరి నది తీరంలోని ధర్మపురి, రాయపట్నం మరియు కోటిలింగాల పుష్కర ఘాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు,2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, రోడ్లు, ఘాట్లు, విద్యుత్ మరియు అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ధర్మపురి పట్టణానికి మరియు కోటిలింగాల ఆలయాల కు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని, లింక్ రోడ్లు ఏర్పాట్లు, అవసరమైన చోట ఘాట్ల నిర్మాణం చేయాలని అధికారులకు వివరించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అందుకు తగిన ప్రణాళికలు ముందస్తుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒకే రోజు రెండు లక్షల పైన భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పనుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ధర్మపురి పట్టణంలోని గోదావరి నది, గోదావరి నది ప్రాంత ఘాట్లను పుష్కర ప్రాంతాలను, రాయపట్నం మరియు కోటిలింగాల పుష్కర ఘాట్లను, పరిశీలిం చారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో వైద్య ఆరోగ్య శాఖ,పర్యాటక, పోలీసు శాఖ,నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో, ఈ.ఈ లు, డి.ఈ లు ధర్మపురి టెంపుల్ ఈవో, ఎమ్మార్వోలు , మున్సిపల్ కమిషనర్, ఎంపిడి వోలు, ఏ.ఈ లు సంబంధిత అధికారులు ఉన్నారు.

## మెట్పల్లి మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలు విజయవంతం

### ఆర్డీవో ఎన్ శ్రీనివాస్కు కమిషనర్ టి మోహన్ కృతజ్ఞతలు

మెట్పల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

మెట్పల్లి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించ డంలో కీలక పాత్ర పోషించిన రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.శ్రీనివాస్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మం దిరంలో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, దాదాపు 50 రోజులుగా నిరంతరం ఎన్నికల పనుల్లో నిమగ్నమై మున్సిపల్ సిబ్బంది అంకితభావంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమైన ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, సానిటేషన్ విభాగం, మెప్మా విభాగం, పారిశుధ్య సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషియన్ సిబ్బంది, కలెక్షన్స్ సిబ్బంది సహా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసిందని తెలిపారు. అందరి కృషి, సహకారం వల్లే ఎన్నికల ప్రక్రియ సాఫీగా పూర్తయ్యిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కమిషనర్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సమన్వయంతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గొల్లపెల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు యువత పెద్ద ఎత్తున పాల్గొని కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ప్రస్థానం త్యాగాలు పోరాటాన్ని స్మరించుకున్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని జైలుకు వెళ్లి రాజకీయ జీవితాన్ని త్యాగం చేసి ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపారని తెలిపారు .కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు వచ్చిందన్నారు అదేవిధంగా కొత్త జిల్లాల ఏర్పాటు మెడికల్ కాలేజీలు రహదారులు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కేసీఆర్ నాయకత్వంలో యువత చదువుతో పాటు రాజకీయాల్లోనూ ముందుకు వచ్చి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి చేసి చూపారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల్ అధ్యక్షులు గోస్కుల జలందర్ నేరెళ్ల గంగారెడ్డి నల్ల శ్యామ్ మాజీ మార్కెట్ చైర్మన్ హనుమాడ్లు కడమండ వెంకట్ చెవుల రవి ఆవుల సత్యం కనుకోట లింగారెడ్డి గోలి గంగారెడ్డి ఎడమల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వైస్ చైర్మన్ ఓంకారి నవీన్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



మెట్‌పల్లి మున్సిపల్ స్ చైర్మన్‌గా ఎన్నికైన స్టార్ ఈ.ఎన్. టి హాస్పిటల్ మేనేజర్ ఓంకారి నవీన్ ఆహ్వానం మేరకు డెల్టాకేర్ డయాగ్నస్టిక్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ యాజ మాన్యం తరఫున నవీన్ కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలు, ఆధునిక పరికరాలు మరియు రోగులకు అందిస్తున్న సదుపాయాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి వైద్య సంస్థపై ఉందని ఈ సందర్భంగా నవీన్ తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెల్టాకేర్ డయాగ్నస్టిక్ సెంటర్ వైద్యులు, పాల్గొన్నారు.

# తుంగూర్ జాతరలో భక్తుల దాహార్తి తీర్చిన 'జై గణేష్ యూత్' సేవా సభ్యులు

బీర్ పూర్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో స్థానిక 'జై గణేష్ యూత్' సభ్యులు తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. భక్తితో పాటు సామాజిక బాధ్యతను జోడించి వారు చేసిన సేవలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి.

## సునీల్ స్మారకార్థం చలివేంద్రం ఏర్పాటు

దివంగత యూత్ సభ్యుడు చెప్పాల సునీల్ స్మార కార్థం, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం యూత్ సభ్యులు మూడు రోజుల పాటు నిరంతరాయంగా ఉచిత త్రాగునీటి సరఫరా (చలివేంద్రం) నిర్వహించారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఇబ్బంది కలగకుండా యువత చూపిన చొరవ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.




## సన్మానించిన ఆలయ చైర్మన్

భక్తుల దాహార్తిని తీర్చడంలో జై గణేష్ యూత్ సభ్యులు చేసిన కృషిని గుర్తించి, తుంగూర్ గ్రామ గుడి చైర్మన్ ఉయ్యాల కిషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. యువత కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని కొనియాడారు. అనంతరం యూత్ సభ్యులను శాలువాతో సన్మానించి, వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జై గణేష్ యూత్ అధ్యక్షులు లక్కాకుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పొన్నామల్ల నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ కంది విజయ్, మరియు సభ్యులు వంశీ, మధు, నందు, హర్ష, విష్ణుతేజ, రంజిత్, సాయిప్రనవ్, రిషి, ప్రణీత్, నవీన్, అజయ్, సనత్, నవదీప్, రామ్, చరణ్ తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



రాయికల్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

రాయికల్ పట్టణ కేంద్రంలోని గాంధీ బొమ్మ వద్ద తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని అన్ని గ్రామాలలోని దేవాలయ ాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రాయికల్ మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్ దీర్ఘాయుష్షు కోసం ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ ఎలిగేటి అనిల్ కుమార్ రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ పార్టీ మండల,పట్టణ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు మహేష్ గౌడ్ మాజీ ప్రజాప్రతినిధులు మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కొడిమ్యాల, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



మండలంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6 నుంచి 10వ తరగతి వరకు సీట్ల కోసం ఆన్లైన్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ లావణ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల విద్యార్థులు కులం, స్టడీ సర్టిఫికేట్లు, ఫోటో, ఆధార్, ఫోన్ నంబర్ తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మేడిపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ సారథి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (ఖజ=) గారి పుట్టినరోజు వేడుకలు జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ వేడుకను పండుగలా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించు కుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తిరెడ్డి,సర్పంచ్ లు మకిలి దాసు, నల్లగంగారెడ్డి, అజిత్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, అర్జున్, రాజేశ్వర్ రెడ్డి, భూమయ్య, నరేందర్, ఆన్సర్, నవీన్,నరేందర్, హరీష్, చారి, బాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# జగిత్యాల లో హీరో అర్జున్ సందడి



**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

జగిత్యాల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ లో ప్రముఖ సినీ హీరో అర్జున్, ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ నటించిన సీతా పయనం అనే చిత్రం ప్రదర్శిశీపబడగా, మ్యాట్నీ షో టైంలో థియేటర్ ను సందర్శించి ప్రేక్షకులతో సినిమాను వీక్షించారు.ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ నేను, నా కుమార్తె నటించిన సీతా పయనం అందరూ చూసి ఆదరించాలని కోరారు. థియేటర్ లో హీరో అర్జున్ తో ఫోటోలు దిగేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. థియేటర్ లో హీరో అర్జున్ తో కాసేపు సందడి నెలకొంది...ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ జీవన్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గంగాధర్ అర్జున్ ను సన్మానించారు.

# మన్నెగూడెంలో వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం




**భీమారం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

భీమారం మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల కోసం ప్రత్యేక ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం మంగళవారం మన్నెగూడెం రైతు వేదికలో ప్రారంభమైంది. ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుంది. ఈ ఐదు రోజుల శిక్షణా కాలంలో వార్డు సభ్యులకు ఈ క్రింది కీలక అంశాలపై అవగాహన కల్పించనున్నారు. వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు.ప్రభుత్వ పథకాలు వాటి అమలు తీరు, వ్యవస్థలో సభ్యుల పాత్ర ప్రాముఖ్యత.నిధుల వినియోగం పారదర్శకత. గ్రామాల్లో మహిళల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు.కార్యక్రమం మొదటి రోజే వార్డు సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి శిక్షణను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎంపిడిఓ నీరజ , ట్రైనర్ పంచాయతీ కార్యదర్శులు , మండల అధికారులు పాల్గొని సభ్యులకు దిశానిర్దేశం చేశారు.

# బుగ్గారంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**బుగ్గారం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

తెలంగాణ సాధకుడు, అపర భగీరథుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని బుగ్గారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడుతూ మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ సర్పంచులు, సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

## బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ , పండ్ల పంపిణీ జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని హామీ




**జమ్మికుంట, ఫిబ్రవరి17 ( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 72వ జన్మదినం సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తా లో నూతనంగా ఎన్నికైన జమ్మికుంట మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ ... హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. కెసిఆర్ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి, ఉద్యమా చరిత్ర గుర్తు చేశారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించి తెలంగాణ రాష్ట్రం సాధించి తెలంగాణ జాతి పితగా పేరు సంపాదించుకున్నారు. నీళ్లు నిధులు నియామకాలు నినాదంతో కోటి ఎకరాలకు పంట నీళ్లు అందించి, లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిధులు సమాకుర్చడంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ దాని వారు కొనియాడారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి నూతన కలెక్టరేట్ ప్రాంగణాలను నిర్మించి పాలన మార్గాన్ని సులభతరం చేసిన ఘనత కేసిఆర్ దని అన్నారు. రానున్న రోజుల్లో జమ్మికుంట మున్సిపాలిటీ ని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని, అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫెరోజ్, చింతల శ్రీనివాస్, కోలుగురి సురేష్, మంద రాధ,పోలు దివ్య, పోల్నేని అజయ్, మైస శిరీష, బచ్చు మాధవి శివశంకర్, పోల్నేని శిల్ప,పొనగంటి రామ్మూర్తి, కోలుగురి సురంజాన్,ఉమొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు పురేళ్ళ రాము, బిట్ల శ్రీనివాస్, బిట్ల తిరుపతి, కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాశాలను అనువైన స్థలానికి మార్చండి

**చొప్పదండి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆర్టీసీ బస్టాండ్ సమీప ప్రాంతానికి తరలించాలని కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం సమర్పించారు. కళాశాల బస్టాండ్ కు దూరంగా ఉండటం వల్ల విద్యార్థిని, విద్యార్థులు సకాలంలో కళాశాలకు రాలేకపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కాలేజీని అణువైన ప్రదేశానికి మార్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# అగ్నికి" ఆహుతైన "పల్లె ప్రకృతి వనం"

## పోలీస్ స్టేషన్లో కార్యదర్శి ఫిర్యాదు

**రామడుగు,ఫిబ్రవరి17( ప్రజా జ్యోతి)**

రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో పల్లె ప్రకృతి వనమును గతంలో ఉన్న మాజీ సర్పంచ్ పల్లె ప్రకృతి వనమును ఏర్పాటు చేశారు.కాగా మంగళవారం ఉదయం గ్రామస్తులు అటువైపు వెళ్లేసరికి పల్లె ప్రకృతి వనం అగ్నికి ఆహుతై కనిపించిందని గ్రామస్తులు తెలిపారు.సోమవారం అర్ధరాత్రి పల్లె ప్రకృతి వనమును కొందరు దుండగులు కక్షపూరితంగానే అగ్నికి ఆహుతి చేసినట్లు తెలుస్తోంది.పల్లె ప్రకృతి వనంలో ఫలాలనిచ్చే కాసిన చెట్లు కొబ్బరి తదితర మొక్కలు తీవ్రస్థాయిలో అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రభుత్వం కేటాయించిన లక్షలాది రూపాయలతో నిర్మించిన పల్లె ప్రకృతి పిల్లలు ఆడుకునేందుకు పచ్చడి పచ్చదనంతో కళకళలాడేది. మరి ఇటువంటి పచ్చటి పల్లె ప్రకృతి వనమును దుండగులు ఎందుకు కాల్చివేశారు అని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై గ్రామ కార్యదర్శి శ్రీనివాసును సూర్య ప్రతినిధి వివరణ కోరగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసులు విచారణ జరిపి పల్లె ప్రకృతి వనమును దగ్ధం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర సాధనకే ఏకైక లక్ష్యంగా ప్రాణాలకు తెగించి దీర్ఘకాల పోరాటం చేసి తెలంగాణను సాధించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం తొమ్మిదేళ్లపాటు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తూ తెలంగాణను దేశంలో ప్రత్యేక స్థానంలో నిలిపిన నాయకుడిగా ప్రశంసించారు. అనేక వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దిన దూరదృష్టి గల నాయకుడని పేర్కొన్నారు. ప్రజల కోసం అపారంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన సేవలను స్మరించారు. ప్రస్తుతం పాలనలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటారని, ఆయన తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాల రామారావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మండల పార్టీ కన్వీనర్ బోయిని రాజమల్లయ్య, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సర్పంచులు దీకొండ భూమేష్ కుమార్, ఓజ్జా సంపత్, బోయిని శ్రీనివాస్, చొప్పరి అంజయ్యతో పాటు ఉపసర్పంచ్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, తిప్పారపు దయాకర్, ఎండి సాజిద్, కోడం అజయ్, సంజీవరెడ్డి, గట్టు శ్రీనివాస్, శీలం శంకర్, గుర్రం సంపత్, మొలుగూరి అంజయ్య గౌడ్, గరిగంటి కుమార్ బాబు, కంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.




## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో

# కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థుల అగ్రగామి ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన విద్యాసంస్థల చైర్మన్ డి.అంజిరెడ్డి

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

ఐఐటీ జేఈఈ మెయిన్స్--2026 మొదటి బ్యాచ్, మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కావడంతో కరీంనగర్‌లోని కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయస్థాయిలో అగ్రగామి పర్సంటైల్స్ సాధించి ప్రతిభ చాటారు. మొదటి బ్యాచ్ నుండే అత్యుత్తమ ఫలితాలు సాధించడం విద్యాసంస్థ ప్రతిష్టను మరింత పెంచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని కోట ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఫలితాల్లో జి. సాయి అక్షిత్ 98.15 పర్సంటైల్, ఏ. స్నేహమాదిరి 96.44, జి. కృతిక 95.19, ఏ. అక్షర్ యాదవ్ 95.18, జి. నిఖిల్ శ్రీ వాస్తవ 94.07, సి.హెచ్. హాస్య రెడ్డి 93.85, టీ. విజయ్ యాదవ్ 90.34 పర్సంటైల్స్ సాధించి ప్రతిభ చాటారు. అదేవిధంగా మరెంతో మంది విద్యార్థులు 90 శాతం పైగా పర్సంటైల్స్ సాధించడం విశేషమన్నారు. మొదటి బ్యాచ్ నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ ఈ అఖండ విజయాన్ని సాధించామని డాక్టర్ డి. అంజిరెడ్డి తెలిపారు. రెండో విడత జేఈఈ మెయిన్స్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు సీబీఎస్ఈ, ఎస్సెస్సీ పరీక్షలు పూర్తయ్యాక మరింత శ్రద్ధతో చదివి ఇంకా అధిక పర్సంటైల్స్ సాధించాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్‌లోనే అత్యుత్తమ శిక్షణ అందించి ఐఐటీ లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విజయాలతో కోట ఇన్స్టిట్యూట్ మరింత ముందుకు సాగుతుందని, రాబోయే ఫలితాల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తామని చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.




# సెంటినరీ కాలనీలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**రామగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని రామగిరి మండలం సెంటినరీ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్టీ టౌన్ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కేసీఆర్ నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. అనంతరం మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన పోరాటం, నాయకత్వం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన దూరదృష్టి, పట్టుదల వల్లే తెలంగాణ సాధ్యమైందని కొనియాడారు. ఆయన పాలనలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో విశేష మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేస్తాయని తెలిపారు. కేసీఆర్‌కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ నాయకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరబోయిన కుమార్ యాదవ్, నాగేలి సాంబయ్య, పుల్లెల కిరణ్, జోవహర్, మాజీ జడ్పీటీసీ శారద, మాజీ వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, మండల అధ్యక్షురాలు ఆశా కుమారి, అరుణ, అశ్విని, స్వాతి, అర్చన, వాణి, శంకరమ్మ, ఉదయ్, ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, రాజన్న, ప్రశాంత్, సదానందం, మని, అశోక్, బోకూరి పోశం, అసమ్ తిరుపతి, ఆరు యాదవ్, గోపాల్, సంతోష్, గండి శ్రీనివాస్, గిటుకు శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, శ్రీకాంత్, మగబుల్, కాట అనిల్, సుదీర్, రాజేష్ పాల్గొన్నారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,

# మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం లో జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూఅన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని అన్నారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు "బుక్ ఎ కాల్ (దీశీశీని ఖ ఝుశ్రీశ్రీ)" సదు- పాయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 100శాతం పూర్తయ్యేలా అధికారులందరు సమన్వయం తో పని చేసి ఈ ప్రక్రియనుపారదర్శకంగా మరియు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తహసీల్దార్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం





**కొడిమ్యాల, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో అధ్యక్షుడు పులి వెంకటేష్ ఆధ్వర్యంలో సన్ రైస్ హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా 350 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది.తదనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పుణుగోటి కృష్ణారావు,పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలో కలుషిత నీటి సమస్య

### అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**మెట్ పల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**





మెట్ పల్లి పట్టణంలోని 14వ వార్డులో మిషన్ భగీరథ నల్ల ద్వారా వచ్చే తాగునీరు కలుషితంగా వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కిరాయికి ఉంటున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయంపై గృహిణి ఎశమేని నాగవ్వ మాట్లాడుతూ మేము కిరాయికి ఉంటున్నాం. ఈ ఇంట్లో బోర్ లేదు. నల్ల నీరే మా కుటుంబానికి ఆదారం. కానీ ఇలా మురికి, కలుషిత నీరు వస్తే త్రాగడానికి, స్నానానికి, వంటకు, బట్టలు ఉతకడానికి ఎలా ఉపయోగించాలి?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలకు ఈ పరిస్థితి మరింత ప్రమాదకరమని తెలిపారు. కలుషిత నీరు వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎశమేని నాగవ్వ తో పాటు స్థానిక ప్రజలుఅధికారులకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీటి నాణ్యతను పరీక్షించాలని పైప్‌లైన్లను పరిశీలించాలని శుద్ధమైన తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**గంగాధం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, కేసీఆర్ జన్మ దిన వేడుకలను గంగాధర బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరయ్యారు.




# పరిమితికి మించినా...

- ప్రైవేట్ వాహనాలకే నిబంధనలు ..
- ఆర్టీసీ బస్సులపై చర్యలు శూన్యం ..
- పరిమితికి మించి ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులు ..
- చోద్యం చూస్తున్న అధికారులు ..

# రైట్... రైట్...

**హుజురాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమని, ప్రభుత్వ బస్సుల్లోనే భద్రత ఉందని ప్రచారం చేసే ఆర్టీసీ వాస్తవ పరిస్థితుల్లో మాత్రం ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో భద్రతా ప్రమాణాలు కేవలం పేపర్‌లకే పరిమితమయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జమ్మికుంట ఫ్లైఓవర్‌పై ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న బస్సు టైర్లు పగిలి ప్రమాదానికి గురైన ఘటన స్థానికులను ఆందోళనకు గురి చేసింది. అదృష్టవశత్తు పెద్ద ప్రమాదం తప్పినా, ఇది వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేసింది. గతంలో హుజురాబాద్ బస్టాండ్‌లో ఒక డ్రైవర్ "బస్సు ఓవర్‌లోడ్ అయింది, నడపను" అంటూ బస్సును నిలిపివేయాల్సి రావడం పరిస్థితి తీవ్రతను చాటిచెప్పింది. మహాలక్ష్మి పథకం అమలుతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో రద్దీ మరింత పెరిగింది. అయితే, అదే స్థాయిలో అదనపు బస్సులు, సిబ్బంది, భద్రతా చర్యలు పెంచకపోవడం విమర్శలకు దారి తీస్తోంది.

## నిబంధనలు ప్రైవేట్ వాహనాలకేనా

చట్టాలు, నిబంధనలు అందరికీ సమానమా లేక ప్రభుత్వ రంగ సంస్థలకు మినహాయింపులా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఆటోలకు ఫైన్లు విధించే అధికారులు, అదే దృశ్యం బస్సుల్లో కనిపించినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.



## ఓవర్‌లోడ్, అతివేగమే ప్రమాదాలకు మూలం

ప్రైవేట్ వాహనాల్లో ఓవర్‌లోడ్, అతివేగం కనిపిస్తే వెంటనే జరిమానాలు, కేసులు నమోదు చేస్తున్న రవాణాశాఖ అధికారులు అదే తప్పిదాలు ఆర్టీసీ బస్సుల్లో చోటుచేసుకున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సమయపాలన పేరుతో వేగ పరిమితులను దాటి బస్సులు నడపడం ప్రమాదాల ముప్పును మరింత పెంచుతోంది.

## పరిమితికి మించి ప్రయాణికులు... ప్రమాదానికి ఆహ్వానం

బస్సుల్లో కూర్చునే సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడం నిత్యకృత్యంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. నిలబడేందుకు కూడా స్థలం లేకుండా, మెట్లపై, ద్వారాల వద్ద వేలాడుతూ ప్రయాణించే దృశ్యాలు మనకు కనిపిస్తూనే ఉంటాయి. సాధారణంగా 50--60 మందికి అనుమతించే బస్సుల్లో 100 మందికి పైగా ప్రయాణించడం ప్రమాదాన్ని ఆహ్వానించడమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

బస్టాండ్లు, ప్రధాన రహదారులపై పరిమితికి మించి ప్రయాణికులతో బస్సులు తిరుగుతున్నా సంబంధిత శాఖలు స్పందించడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు, కమిటీలు ఏర్పాటు చేయడం తప్ప ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రయాణికుల ప్రాణాల భద్రత ఎవరి బాధ్యత

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమన్న నమ్మకంతోనే ప్రజలు వాటిని ఆశ్రయిస్తున్నారు. అతివేగం ఓవర్ లోడ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్న ఆర్టీసీ, రవాణా శాఖ పట్టించుకోక పోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రయాణికుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత యాజమాన్యం, రవాణా శాఖ అధికారులపై ఉంది. ఓవర్‌లోడ్ నియంత్రణ, వేగ నియంత్రణ, అదనపు బస్సుల ఏర్పాటు, కఠిన తనిఖీలు వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ముందస్తు చర్యలు లేకపోతే...

ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు ప్రమాదం జరగకుండా ముందే నివారణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే "సురక్షిత ప్రయాణం" అన్న నినాదం కేవలం ఫ్లెక్సీలకే పరిమితమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.



# పత్తి కొనుగోళ్లు 21 నుంచి నిలిపివేత

## 20లోగా స్లాట్ బుక్ చేసుకుని అమ్ముకోవాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** భారత పత్తి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మద్దతు ధర పత్తి కొనుగోళ్లు ఈ నెల 21 నుంచి పూర్తిగా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా జిల్లా యంత్రాంగానికి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు పత్తి అమ్మకాలు చేయని రైతులు 20లోగా తప్పనిసరిగా అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రాలకు వెళ్లి తమ పత్తిని విక్రయించుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సూచించారు. రైతులు ముందుగా 'కాపాస్ కిసాన్' యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత తేదీ, సమయానికి పత్తి తీసుకురావాలని కోరారు. గడువు అనంతరం కొనుగోళ్లు నిలిపివేయబడతాయని, ఆలస్యమైతే రైతులే నష్టపోతారని హెచ్చరించారు.

# 24 గంటల ఇసుక లారీల ఉగ్రరూపం

## కొండపాక-కల్లూపల్లెల్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం

## ఎవరి అండతో ఈ దందా?



**వీణవంక, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పరిధిలోని కొండపాక, కల్లూపల్లె గ్రామాలు ఇసుక లారీల రాకపోకలతో నిత్యం వణికిపోతున్నాయి. రాత్రి లేదు... పగలు లేదు... 24 గంటలూ భారీ లారీలు గ్రామాల గుండా దూసుకెళ్తూ ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నాయన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. గ్రామంలోకి ప్రవేశించే ప్రతి రహదారి ఇసుక లారీలతో కిక్కిరిసిపోతుండటంతో సాధారణ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లడం, మహిళలు బయటకు రావడం కూడా ప్రమాద కరంగా మారింది. వేగంగా దూసుకెళ్తున్న లారీల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం గ్రామస్తులను వెంటాడుతోంది.

### దుమ్ము మబ్బుల్లో గ్రామాలు

లారీలు వరుసగా వెళ్లడంతో గ్రామం మొత్తం దుమ్ముతో కప్పుకుపోతోంది. ఇళ్లలోకి దుమ్ము చేరి శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు సూచిస్తున్నట్లు సమాచారం. పంట పొలాలపై కూడా దుమ్ము కూర్చడంతో దిగుబడిపై ప్రభావం పడుతోందని రైతులు వాపోతున్నారు.

### రోడ్ల దుస్థితి

భారీ బరువుతో వెళ్తున్న లారీల కారణంగా గ్రామ రహదారులు పూర్తిగా పాడై గుంతలమయమయ్యాయి. వర్షం పడితే ఈ గుంతలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పటికే చిన్నచిన్న ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

### అధికారుల మౌనం ఎందుకు?

గ్రామస్తులు పలుమార్లు రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా? లేక అనుమతులతోనే ఈ రవాణా సాగుతుందా? అన్న ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది.

### ప్రత్యేక పార్కింగ్ అవసరం

గ్రామాల మధ్యలో లారీల నిల్వ, రాకపోకలు మరింత ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో, లారీలకు రోడ్ల పై కాకుండా బయట ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్దిష్ట సమయాల్లో మాత్రమే రవాణా అనుమతించాలి, వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలి, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కఠినంగా తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

### ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదా?

24 గంటల లారీల హల్చల్‌కు తక్షణమే చెక్ పెట్టాలి" అంటూ గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.మా ప్రాణాలు లెక్క గాని, విలువ గాని,లేదా అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, లారీల రాకపోకలను నియంత్రించి గ్రామ ప్రజలకు ఊరట కల్పిస్తాయా? లేక ఇసుక లారీల దూకుడు ఇలాగే కొనసాగుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.







# విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు

## ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్



**తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**
నార్కోటిక్ డ్రగ్స్ పైన పరీక్షలలో ఒత్తిడిని జయించడం పై విద్యార్థులకు అవగాహన సదస్సును ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ నిర్వహించినారు. తెలంగాణ గురుకుల పాఠశాల బద్దెనపల్లి,మరియు నేరెళ్ల గర్ల్స్ కాలేజ్, కస్తూర్బా బాలికల విద్యాలయం తంగళ్ళపల్లి విద్యార్థులకు పరీక్షలపై సానుకూల దృక్పథం డ్రగ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నం చందర్ మాట్లాడుతూ డ్రగ్స్ లోని రకాలు వాటి వినియోగం వలన కలుగు దుష్పరిణామాలు వివరించారు. వాటిని ఉపయోగించే వారికి దూరంగా ఉండాలనీ పిల్లలకు సూచించారు. చదువు పట్ల ఏకాగ్రత పెంచుకోవడం పరీక్షల పట్ల సానుకూల దృక్పథం పెంపొందించుకోవడం ద్వారవ పరీక్షల్లో విజయం సాధించవచ్చని తెలిపారు. అందుకు అవసరమైన సలహాలను కౌన్సిలింగ్ ద్వారా అందించారు. అలాగే ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బత్తిని రఘు గారు డ్రగ్స్ రహిత తెలంగాణ కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు మనమందరం సహకరించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్,డా. చంద్రిక, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బత్తిని రఘు, కానిస్టేబుల్ నరేందర్ గారు,హెల్పింగ్ హార్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అల్వాల ఈశ్వర్ ప్రధానో పాధ్యాయులు పాఠశాల బృందం పాల్గొన్నారు.

# కారు బైకు డీ ఒకరి మృతి. ....

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**



ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ రోడ్డు సమీపంలో కామా రెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిలో మంగళ వారం రాత్రి 7:00 గంటల సమయంలో కారు బైక్ ఢీకొని రాజు అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించారు, రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కారులో సిరిసిల్ల వైపు వెళ్తుండగా కామారెడ్డి కి చెందిన రాజు బైక్ టి ఎస్ 17 ఈ 79 72 నెంబర్ పై సిరిసిల్ల నుండి కామారెడ్డి వైపు వెళ్తుండగా నారాయణపురం రోడ్డు సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మరణించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు, ఈ సంఘటనలు బైకు కారు ధ్వంసమయ్యాయి. మరణించిన వ్యక్తి సెల్ ఫోను పాడవ్వడంతో వారి బంధువులకు సమాచారం చేరవేయలేకపోయారు, ఈ విషయాన్ని ఎల్లారెడ్డిపేట పోలీసులకు అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనదారులు సమాచారం అందించగా ఎల్లారెడ్డిపేట పోలీసులు సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి,తరలించారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు ,

# ఆరో వార్డులో విజయోత్సవ ర్యాలీ

## ఇంటింటికి తిరుగుతూ ధన్యవాదాలు తెలియజేసిన కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**
మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయి కరణ్ యాదవ్ మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు. సాయంత్రం, నూతన కౌన్సిలర్ తన విజయం ఉత్సాహాన్ని ప్రజలతో పంచుకునేందుకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా ఆయన ఆరో వార్డు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, "మీ నమ్మకానికి ధన్యవాదాలు. మీరు నమ్మిన వారిని అసహాయంగా చేయకుండా, ఆరో వార్డు సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం పనిచేస్తాను. హామీ ఇచ్చారు

# 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ ఇంటింటి కృతజ్ఞతల ర్యాలీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

ఇటీవలే నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన తొర్రి కొండ ప్రభాకర్ మంగళవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రతిభావంతుడైన కౌన్సిలర్ ప్రభాకర్ ప్రమాణ-స్వీకారం అనంతరం, తన విజయాన్ని ప్రజలతో పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆయన వెంటనే ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, వార్డు అభివృద్ధి కోసం నిత్య కృషి చేస్తానని వ్యక్తపరిచారు. ప్రముఖంగా, ప్రభాకర్ తన ప్రచారంలో ప్రతి కుటుంబాన్ని కలుస్తూ, వారి అభిప్రాయాలను సన్నిహితంగా విన్నారు. "మీ నమ్మకానికి, ప్రేమకు ధన్యవాదాలు. మీ వంతు సూచనలు మరియు మద్దతుతోనే వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను" అని తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ సాధకులు బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సంధర్భంగా మండేపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూర్మనీ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే కాలంలో మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూ-ర్మనీ రాజశేఖర్ రెడ్డి తో పాటు సర్పంచులు చెన్నవేణి పరుశురాములు యాదవ్,బాలసాని పర్శరాములు,నాయిని సాయికృష్ణ,సాగ దేవేందర్,సిలివేరి చిరంజీవి,ఆత్మకూరి అనిల్,వెన్నమనేని రమణారావు,గుగ్గిల్ల అంజయ్య,సిలివేరి నర్సయ్య,ఆవునూరు వెంకటరాములు, తిరుపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీలకు రాగంపేట విద్యార్థులు



**చొప్పదండి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రాగంపేట జెడ్ పి హెచ్ ఎస్ 8వ తరగతి విద్యార్థులుసిరవేణి హరిప్రియ,యాంసాని చాయాశ్రీ,మునిగాల శ్రీకర్ రాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ సిఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్ ఆట్య పాట్య ఛాంపియన్ షిప్ లో బాలుర జట్టులో మునిగాల శ్రీకర్, బాలికల జట్లులో సిరవేణి హరిప్రియ, యాంసాని ఛాయాశ్రీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దినకర్, గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం, మండల విద్యాధికారి పి.మోహన్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి .అజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఎనిమిదో వార్డ్‌లో కౌన్సిలర్ చింతల రాజు విజయోత్సవ ర్యాలీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

మున్సిపల్ ఎనిమిదో వార్డ్‌లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ చింతల రాజు ఘన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన ఇంటింటికి తిరిగి ప్రజలను కలసి ధన్యవాదాలు తెలిపారు. ర్యాలీ పెద్ద ఎత్తున, ఉత్సాహభరితంగా కొనసాగింది. ప్రజల మద్దతు, ఘన స్పందన చూడగానే చింతల రాజుకు ఆనందం వ్యక్తమయ్యింది. చింతల రాజు మాట్లాడుతూ, నా వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తాను. ప్రజల సమస్యలకు ముందుగా పరిష్కారం చేస్తాను అని హామీ ఇచ్చారు. ప్రజలతో భేటీ అవుతూ, వార్డులో ఉండే సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర కృషి చేయనున్నారని పేర్కొన్నారు.

## 12 వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ విజయోత్సవ ర్యాలీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు ఫార్వార్డ్ బ్లాక్ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన అమిరిశెట్టి శ్రావణి రాకేష్ ప్రమాణ స్వీకారం అనంతరం తన వార్డులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె 12వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ర్యాలీలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని శ్రావణి రాకేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్ శెట్టి రాజలింగం, అమీర్ శెట్టి తిరుపతి, అమిరిశెట్టి మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్‌లో సమస్యలేమైనా ఉన్నాయా





### విక్రయ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో , ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

యూరియా బుకింగ్ యాప్ పనితీరుపై రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి మండలంలోని డీసీఎంఎస్ చింతకుంట, డీసీఎంఎస్ మల్కాపూర్ ఎరువుల దుకాణాలు మరియు గోదాములను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల సరఫరా విధానం, యూరియా అమ్మకాలు, నిల్వల రిజిస్టర్‌లను పరిశీలిం చారు. గోదాములో నిల్వ ఉంచిన ఎరువుల బస్తాలను తనిఖీ చేసి నిల్వల పరిస్థితిని సమీక్షించారు. యూరియా కోసం వచ్చిన రైతులు రిట్టనేని మల్లయ్య, గులిగెపు బక్కయ్య, సత్యనారాయణ రెడ్డిలతో కలెక్టర్ మాట్లాడారు. ఆన్లైన్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధానం ఎలా ఉందని ప్రశ్నించగా, రైతులు సానుకూల స్పందన తెలిపారు. యాప్ ద్వారా బుకింగ్ సులభమైందని, గతంలోలా గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా పోయిందని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన సమయంలో యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయడం సౌకర్యవంతంగా ఉందని తెలిపారు. ఫోన్ లేని రైతులు దుకాణానికి వచ్చినప్పుడు డీలర్లు ఆన్లైన్‌లో నమోదు చేసి వెంటనే ఎరువులు అందజేస్తున్నారని చెప్పారు. అవసరమైతే డీలర్‌కు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకునే సౌకర్యం ఉందని రైతులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూరియా బుకింగ్ యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. భూమి విస్తీర్ణాన్ని ఆధారంగా తీసుకుని యాప్ యూరియా కోటాను నిర్ణయిస్తోందని చెప్పారు. దీనివల్ల అక్రమాలకు తావులేకుండా సరైన రైతులకు సరైన పరిమాణంలో ఎరువులు అందుతున్నాయని పేర్కొన్నారు. గతంలో యూరియా పంపిణీ సమయంలో కనిపించిన రద్దీ, గందరగోళ పరిస్థితులు యాప్ అమలుతో తగ్గిపోయాయని వివరించారు. యాప్ ద్వారా క్రమపద్ధతిలో పంపిణీ జరుగుతుండటంతో డీలర్ల పని ఒత్తిడి కూడా తగ్గిందని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్క్ ఫెడ్ డీఎం గౌరీ నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు రణధీర్, ఏఈఓ రాజేంద్రప్రసాద్, ఎంఏఓ సంతోష్ పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ



### ఎన్నికల వరకే రాజకీయాలు
### ఎన్నికల అనంతరం అభివృద్ధే లక్ష్యం
### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ

**గంభీరావుపేట, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక ప్రక్కన ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి కావాల్సిన నిధులను సమకూరుస్తుందని అందులో భాగంగా మంగళవారం రోజున గంభీరావుపేట మండలం దమ్మనంపేట గ్రామంలో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరు అయిన 40 లక్షల నిధులతోటి మురికి కాలువ మరియు సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా గెలుపోటములు సహజమని ఎవరు గెలిచామని కాదు అభివృద్ధి నీ ముందుకు తీసుకు వెళ్తున్నామా లేదా అని ఆలోచనకొద్దీ పని చేస్తున్నట్లు తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని నిధులతోటి దమ్మన్నపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని పునరుద్ఘాటించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ గ్రామ శాఖ అధ్యక్షుడు బలరాం రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ హమీద్ వార్డు సభ్యులు ఎంపీడీవో అధికారులు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించిన 15 మంది వార్డు కౌన్సిలర్లు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా బాధ్యతలు నిర్వహిస్తామని నూతన ప్రజాప్రతినిధులు ప్రమాణం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై కౌన్సిలర్లకు అభినందనలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కౌన్సిలర్లకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పలువురు నాయకులు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రధానంగా భారత జాతీయ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించగా, ఇతర పార్టీల అభ్యర్థులు కూడా విజయం సాధించి మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం పొందారు. ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు--- ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, గరిగే శోభారాణి, బాకం సాయి కిరణ్, వర ప్రదీప్, చింతల రాజు, టికే ప్రభాకర్, అంతటి పుష్పలత, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల (కాంగ్రెస్), కందునూరి సమత (భారతీయ జనతా పార్టీ), కల్వల శంకరమ్మ (భారత రాష్ట్ర సమితి), అమీరిశెట్టి శ్రావణి (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్) ఉన్నారు. నూతన కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, కాలువల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా సమన్వయంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ కొత్త కౌన్సిలర్లు సమిష్టి భావంతో పనిచేస్తే సుల్తానాబాద్ పట్టణం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కౌన్సిలర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు. నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కొనసాగాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## 3వ వైర్ ప్రతిపాదనలను గ్రామాలు అందించాలి
## పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కొనసాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో. పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీలలో 3వ విద్యుత్ వైర్ లేకుండా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల జాబితాను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి తప్పనిసరిగా 3వ విద్యుత్ వైర్ ను విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరగడానికి వీలు లేదని, నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ వాటిని ఆపివేయాలని , అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించ వద్దని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ పాలనలో సర్పంచ్ లను భాగస్వామ్యం చేయాలని, మండల పంచాయతీ అధికారులు రెగ్యులర్గా పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ఐ ఐ టి -జె ఈ ఈ (మెయిన్ ) ఫలితాల్లో
# అల్ఫోర్స్ విద్యార్థుల అద్భుత ప్రతిభ




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

తెలంగాణ-మహారాష్ట్రలో ప్రముఖ విద్యా సంస్థగా పేరుగాంచిన అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు ఐఐటి-జెఈఈ (మెయిన్ ) 2026 మొదటి విడత ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యున్నత పర్సంటైల్లు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో సి.హెచ్. లక్ష్మీ హాసిని 99.94 పర్సంటైల్తో అగ్రస్థానంలో నిలిచారు. వి. శ్రేయాస్ రెడ్డి 99.83, కె. ధనుష్ 99.82, పటేల్ అక్షయ 99.74, బి. లిఖిత్ సాయి 99.6, ఏ. సత్య వర్ధన్ 99.6, జి. ఆశిష్ రెడ్డి 99.53, ఎన్. రత్న ప్రకాష్ 99.38, బి. శ్రీహాన్ 99.27, యు. అభినవ్ చౌదరి 99.25, ఎల్. ప్రణయ్నా రెడ్డి 99.13, వి. సుహాని 99.111 పర్సంటైల్ సాధించారు. మొత్తం 99 పర్సంటైల్ కు పైగా 12 మంది విద్యార్థులు, 90 పర్సంటైల్కు పైగా 113 మంది విద్యార్థులు సాధించడం విశేషంగా నిలిచింది. సంస్థ నిర్వాహణ తెలిపిన వివరాల ప్రకారం, పటిష్ట ప్రణాళికతో కూడిన బోధన విధానం, క్రమమైన పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర సాధన ఫలితంగానే ఈ ఘనవిజయం సాధ్యమైందన్నారు. రాబోయే ఐ ఐ టి (అడ్వాన్సడ్ , నీట్, ఎంసెట్ పరీక్షల్లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఐ ఐ టి -జె ఈ ఈ ఫలితాల్లో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అల్ఫోర్స్విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అభినందించారు . ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం కప్ పోటీల్లో రాఘవేంద్ర స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ముస్తాబాద్, ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి ):**

సీఎం కప్ 2026 లో భాగంగా సిరిసిల్ల లో నిర్వహించిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.అండర్ 60 కేజీల బాలికల విభాగంలో అయేషా, అండర్ 63 కేజీల బాలుర విభాగంలో సృజన్, అండర్ 69 కేజీల బాలుర విభాగంలో రిశ్విత్ బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందారు. జిల్లాస్థాయిలో సృజన్, రిష్విత్, అయేషాలకు బంగారు పతకాలు లభించగా, అఖిల్, అలీషా, వర్షిత్ లకు వెండి పతకాలు అందాయి. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుంది. విద్యార్థులు తమ పతకాలను జిల్లా యువజన క్రీడాధికారి అజ్మీరా రాందాస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ విజయానికి రాఘవేంద్ర స్కూల్ కిక్ బాక్సింగ్ కోచ్ వోడ్నాల శ్రీనివాస్, కరస్పాండెంట్ నరేష్, ప్రధానోపాధ్యాయురాలు మంజుల అపర్ణ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా అనేక పతకాలు సాధిస్తామని కరస్పాండెంట్ తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



**ముత్తారం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

మండలంలోని గ్రామాలలో మచ్చుపేట ముత్తారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు ప్రస్తుత ఎమ్మెల్యే (కేసీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మరియు మండలంలో నీ మచ్చుపేట చౌరస్తాలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీర్ఘకాల పోరాటం,ఆయన చూపిన దృఢ సంకల్పం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ప్రాణత్యాగానికైనా వెనుకాడనని ప్రకటించి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్రావు,లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, మాదాసి రమేష్,నిమ్మతి రమేష్,వెంకట్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గిరి వీరేందర్, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెప్యాల వాసికి డాక్టరేట్

**కొడిమ్యాల, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**



పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థి.తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ స్థానిక పాఠశాలలో చదివిస్తుంటే వారి కష్టాలను చూసి ఏదైనా సాధించాలనే సంకల్పంతో చదువుతూ,నేడు డాక్టరేట్ పట్టాను పొందాడు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన మోదిగంపల్లి సురేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు.ఫిజిక్స్ విభాగంలో అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కె. సాధన పర్యవేక్షణలో “డెవలప్మెంట్ ఆఫ్ పీజోఎలక్ట్రిక్ అండ్ ఫెర్రోఎలక్ట్రిక్ మెటీరియల్స్ ఫర్ సెన్సార్ అప్లికేషన్స్”(2019-2026) అనే అంశంపై పీహెచ్డి పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కుటుంబీకులు,స్నేహితులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

### ఉన్నత విద్యవైపు యువత అడుగులు వేయాలి :సురేష్

యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉన్నత విద్య వైపు వెళ్లాలని,బీటెక్ లేదా డిగ్రీ చదివి మధ్యలోనే ఆపేసి విదేశాలకు వెళ్లాలనే ఆలోచన పెరుగుతోందని, అది శాశ్వత పరిష్కారం కాదన్నారు. ఉన్నత చదువులు కొనసాగించి రీసెర్చ్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు. సరైన దిశలో కృషి చేస్తే యువత భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

## పదవ తరగతి శతశాతం ఫలితాలు సాధించాలి
### ప్రత్యేక తరగతులను పరిశీలించిన సర్పంచ్ నీరటి




**రాయికల్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

పదవ తరగతి వార్షిక పరీక్షలలో శతశాతం ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. సాయంత్రం ప్రత్యేక తరగతులను సర్పంచ్, మాజీ ఎంపిపి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పాఠశలకు హాజరు కావాలని చదువుతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని, పాఠశాలకు, మీకేమైనా అవసరాలు ఉంటే గ్రామ సర్పంచ్ గా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, పదవ వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని, పై చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల హిందీ ఉపాధ్యాయులు, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ ద్వారానే సమస్యలు పరిష్కారం
### కొత్తపల్లి సర్పంచ్ నందాల మల్లేశం



**ధర్మారం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ నందాల మల్లేశం అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలతో కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ ఐలవేణి తిరుపతి, వార్డు సభ్యులు సతీష్, సురేందర్, సోనియా, మానస, అరుణ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ విజయం ప్రజల తీర్పే

### కాంగ్రెస్ ఎత్తుగడలు విఫలం
### నగర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు
### డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

నగరపాలక సంస్థలో అత్యధిక స్థానాల్లో బీజేపీని గెలిపించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టిన నగర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు. మంగళవారం కరీంనగర్ గోదాంగడ్డ ఎస్‌బిఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజల శ్రేయస్సు కోసం సార్థక కార్యక్రమాలు చేపడతామని, కరీంనగర్ కార్పొరేషన్‌ను ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు తగిన విధంగా నీతి, న్యాయపాలన అందిస్తామని స్పష్టం చేశారు.బీజేపీ 30 స్థానాలు గెలిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల తీర్పును వక్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 14 స్థానాలు గెలిచినా మేయర్ పదవి ఎందుకు రాకూడదని మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఇతర పార్టీల సభ్యులను ప్రలోభాలకు గురిచేసి బీజేపీకి అడ్డుకట్ట వేయాలన్న ప్రయత్నాలు ప్రజలందరూ గమనించారని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని ఎత్తుగడలు వేసినా ప్రజల ఆశీర్వాదంతో అవి ఫలించలేదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మేయర్‌తో కలిసి మొత్తం పాలకవర్గం ప్రజల సేవలో ఉంటుందని తెలిపారు. నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తామని చెప్పారు.

బి జె పి నాయకత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థను మరింత అభివృద్ధి చేస్తామని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని డిప్యూటీ మేయర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## టిపిసిసి సాంస్కృతిక సేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**చొప్పదండి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**

ఉద్యమ కవి, మావురాల ఎల్లమ్మ సాంగ్ ఫేమ్ గాయకులు, టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో పేదలకు అందిస్తున్న సంక్షేమంతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. చొప్పదండి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎంపికైన వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ లను ఆయన అభినందించారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధి బాధ్యత ఎమ్మెల్యేదేనని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చాకుంట సర్పంచ్ పురం రాజేశం, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి జనార్ధన్, కొలిమికుంట మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపిటిసి కుందేళ్ళ కవిత బాలకిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుస భీమన్న, సింగసాని మల్లేష్, శ్రీకాంత్, కోలపురి ప్రభాకర్,మచ్చ రమేష్, కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాటాకర్ల ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్, వార్డు సభ్యుడు పుల్లూరి సంతోష్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, కేటీఆర్ సేన గూడూరు గ్రామ అధ్యక్షులు చెక్కపెల్లి వెంకటేష్, యువజన ఉపాధ్యక్షులు పొందుర్తి పవన్ కళ్యాణ్, యువజన ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్, పార్టీ నాయకులు మాధవరం శిరీష్, మెరుగు వెంకటేష్, ఎదునూరి అజయ్, వంగూరి గోపి తదితరులు పాల్గొన్నారు. నాయకులు కేసీఆర్ దీర్ఘాయుష్షు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లిలో నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

పెద్దపల్లి పట్టణంలో బుధవారం (18.02.2025) మరమ్మత్తుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 33/11 కేవీ రంగంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ పెద్దపల్లి టౌన్--1, టౌన్--2 ఫీడర్లలో పనులు నిర్వహించనున్నందున పెద్దపల్లి, రంగంపల్లి ప్రాంతాల్లో ఉదయం 12:00 నుంచి మధ్యాహ్నం 01:00 వరకు, అలాగే సాయంత్రం 04:00 నుంచి 05:00 వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అదనపు సహాయ ఇంజనీర్ (ఆపరేషన్) సీహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

## అనాథ శవ దహన సంస్కారాలకు ఆర్థిక చేయుత

**చొప్పదండి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి పట్టణానికి చెందిన అనాథ వ్యక్తి విశ్వ నాథ్ మంగళవారం మృతి చెందాడు. ఆయన దహన సంస్కారాల ఖర్చుకు కాంగ్రెస్ నాయకురాలు సింహాచలం తులసి-ప్రభాకర చార్యులు 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. నలుబై ఏళ్ల క్రితం అనాథగా చొప్పదండి పట్టణానికి వచ్చిన విశ్వనాథ్ స్థానిక వతన్ హోటల్ లో చాలకాలం పనిచేశాడు. రహీమ్ అనే వ్యక్తి కి రైల్లు లో దొరికిన విశ్వనాథ్ ఆలనపాలన ఆయనే చూశాడు. ఆయన మరణించిన తర్వాత హోటల్ యజమాని ఆబిద్ ఆలీ ఆలనపాలన చూసుకున్నాడు. రోడ్డు వేడల్పులో హోటల్ మూతపడింది.ఏవరో ఓక్కరు ఇచ్చిన ఆహారం తో బతుకువేళ్ళాదీశాడు.మంగళవారం అనారోగ్యం తో మృతి చెందాడు. హిందు సాంప్రదాయ పద్దతిలో దహనసం స్కారాలు చేయాటానికి పట్టణానికి చెందిన తులసి- ప్రభాకర చార్యులు ఆర్థిక చేయుత అందించటాన్ని పలువురు అబినం దించారు.

## ధర్మపురి చైర్‌పర్సన్‌కు వేముల సుభాష్ శుభాకాంక్షలు



**బుగ్గారం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన వేముల నాగలక్ష్మి రాజును బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. చైర్‌పర్సన్ నివాసానికి వెళ్లిన సుభాష్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో నూతన మున్సిపల్ పాలకవర్గం సమన్వయంతో ధర్మపురి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. సర్పంచులు పంచిత ధర్మరాజు, నీలం నందిని సంతోష్, గట్టు శారద గంగారాం, మాజీ సర్పంచు తాండ్ర అశోక్‌రావు, జక్కుల శ్రీనివాస్, బండారి మహేష్, రెంటం శ్రీధర్, మామిడాల శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్‌గా బిరుదు రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక




**సుల్తానాబాద, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలో చైర్‌పర్సన్‌గా బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్‌గా అంతటి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అభినందించారు. ఎన్నికల అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానికులు రాధాకృష్ణను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని, పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని రాధాకృష్ణ తెలిపారు. అలాగే వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన పుష్పలతకు కూడా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర ప్రాధాన్య అంశాలపై సమన్వయంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీ పురోగతికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వగా, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

### రూ.10 వేలు జరిమానా విధించిన కోర్టు

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నిందితుడికి కోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. కోదురుపాక గ్రామానికి చెందిన కొదాటి సంపత్‌రావు (38) తన పెద్దమ్మ చంద్రమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంటున్నదాన్ని గమనించి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును దోచుకోవాలనే ఉద్దేశంతో 2019లో రాత్రి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్న పీఠతో తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం బంగారు గొలుసు తీసుకుని పరారయ్యాడు. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు రామారావు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి, పూర్తి సాక్ష్యాధారాలతో చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. తదుపరి పెద్దపల్లి జిల్లా కోర్టులో కేసు విచారణ జరగగా న్యాయమూర్తి కె. సునీత నిందితుడు నేరం చేసినట్లు నిర్ధారించి జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి వాదనలు కేసు రుజువులో కీలకంగా నిలిచాయి. డీసీపీ బి. రాంరెడ్డి, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో సీఐ జి. సుబ్బారెడ్డి, ఎస్ఐ పి. చంద్రకుమార్, కోర్టు సిబ్బంది సాక్షులను సమర్పించడంలో సహకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## నర్సరీలో అగ్ని ప్రమాదం



తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామ శివారులోని నర్సరీ వెనుక భాగంలో ఉన్న చెట్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పక్కనే నర్సరీ ఉండటంతో పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పటికీ, సకాలంలో స్పందించడంతో భారీ నష్టం తప్పింది. ఈ ఘటనలో కొన్ని చెట్లు మాత్రమే కాలి బూడిదయ్యాయి. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు



చొప్పదండి, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, టి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బి ఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గంగారెడ్డి,మాజీ సర్పంచ్ నాగిరెడ్డి ,మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్ ,మాదూరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య-వినయ్ కుమార్, నాయకులు నలుమాచు రామకృష్ణ, గొల్లపల్లి శ్రావణ్ కుమార్, మంద నరసయ్య, మహమ్మద్ అజ్జు ,కోమల రాజేశం, జహీర్ ,సిపల్లి గంగయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, బైరి కన్నయ్య, బిసవేని రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై వడ్లు... ప్రాణాలతో ఆటలు?

### ఇకనైనా స్పందించండి రైతులారా!



వీణవంక, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

వీణవంక మండలం కల్లుపల్లె గ్రామం లోని బ్రిడ్జిపై ఎన్నో నెలలుగా వడ్లు ఎండబెట్టడం, వాటిని కుప్పలుగా వేసి అలాగే ఉంచడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రధాన రహదారిగా ఉపయోగిస్తున్న ఈ బ్రిడ్జిపై వడ్ల కుప్పలు ఉండటంతో వాహనదారులు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణం చాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రత్యేకించి రాత్రి వేళల్లో బ్రిడ్జిపై వడ్లు ఉన్న విషయం స్పష్టంగా కనిపించకపోవడంతో పలుమార్లు వాహనాలు వడ్ల కుప్పలకు ఢీకొని ప్రమాదాలు తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. వడ్ల కుప్పల కారణంగా బైక్‌లు, ఆటోలు, కార్లు ప్రమాదానికి గురయ్యే అవకాశముందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు తమ పంటను రక్షించుకోవడం సమంజసమే అయినప్పటికీ, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా బ్రిడ్జిపై వడ్లు నెలలు నెలలుగా ఎండబెట్టడం తగదని వాహనదారులు సూచిస్తున్నారు. ఇప్పటికే చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకు న్నప్పటికీ, పెద్ద ప్రమాదం సంభవించే ముందు చర్యలు తీసుకోవాలని అధికారులు, గ్రామ పంచాయతీ సభ్యులను వాహనదారులు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి బ్రిడ్జిపై వడ్ల కుప్పలను తొలగించేలా చర్యలు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రాణాలు ముఖ్యమా... వడ్లు ముఖ్యమా? అంటూ ఇకనైనా రైతులు చైతన్యంతో వ్యవహ రించి బ్రిడ్జిపై వడ్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల

ముత్తారం ఫిబ్రవరి,17 (ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ స్కీం ద్వారా మంథని నియోజకవర్గం లోని ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక భారతమ్మ అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి శ్రీధర్ బాబుని సహాయం కోరగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఎల్ఓసి కి దరఖాస్తు చేయమని తెలుపడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1,50,000/-ఎల్ ఓ సి మంజూరు చేసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది చికిత్స కోసం 1,50,000 వేల ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పిలుపునిచ్చారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాభివృద్ధి పనులపై పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యంగా వేసవికాలంలో త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ భాద్రపు ప్రవల్లిక ప్రశాంత్, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్, వార్డు సభ్యులు పబ్బా ప్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ సహకారంతో నిత్యవసర సరుకుల పంపిణీ



రామగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ కమాన్‌పూర్ సంస్థ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కమాన్‌పూర్ మండల వ్యాప్తంగా 200 కిట్లు పంపిణీ చేయగా, అందులో భాగంగా సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ విజ్ఞప్తి మేరకు అందించిన 10 కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, పండుగల సమయంలో నిరుపేదలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చిన్న సహాయం కూడా వారి జీవితాల్లో పెద్ద మార్పు తీసుకురాగలదని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి కిట్లు అందించిన హెల్పింగ్ హాండ్స్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, ఓర్రె సదయ్య, మేకల ఓదెలు, వార్డు సభ్యులు గోనె రాము, శ్రీకాంత్, హరీష్, సరోజన, గణేష్, కొమురయ్య, వెంకన్న, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



తంగళ్ళపల్లి , ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం (కేవీ)లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) విధానంలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం తనిఖీ చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా మ్యాథ్స్ పరీక్ష జరుగుతున్న సందర్భంగా పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కేసీఆర్

చిగురుమామిడి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.మంగళవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా నవాబుపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఆంధ్ర పెత్తం దార్లు వలసవాదులు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారు .తెలంగాణ నీళ్ళు నిధులు ఉద్యోగాలు దోచుకున్నారు . పేదరికం నిరుద్యోగం తొ తెలంగాణ కరువులను ఎదుర్కుంటున్న సమయం లో మా నిధులు మా ఉద్యోగాలు మాకు కావాలని తెలంగాణ ఉద్యమాన్ని మొదలు పెట్టి తెలంగాణలో ఉన్న సంబంధ వర్గాలను ఏకం చేసి ఢిల్లి ప్రభుత్వాన్ని మేడలు వంచి స్వరాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమ నిర్మాత అయిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ గారికి ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ దశాబ్దాల కాలం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాటం చేశారని ఆ పోరాటాల స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు సంఘటితమై మూడున్నర కోట్ల ప్రజలను ఏకం చేసి ఒకే తాటి పైకి తీసుకొచ్చిన ఘనత కే . సీ.ఆర్ కే దక్కుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం చేశారని ఆ పోరాట ఫలితంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,ప్రగతిని సాధిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కూతురు శరభందర్ రెడ్డి , అనుమాన్ల సత్యనారాయణ,వార్డు మెంబర్ పోతరవేణి ఆగయ్య,దామ సదానందం,దురిశెట్టి రమేష్,పిల్లి రమేష్,బత్తిని రాజు,నాంపల్లి వెంకటేశం,మర్రి సదయ్య బోయిని సంపత,దామ శ్రీనివాస్,పోతరవేణి అనిల్ కుమార్,వరుకోలు శ్రీనివాస్,కంది కృష్ణ,ఎర్రోజ్ సదానందం,పిల్లి యాదగిరి,తంగళ్ళపల్లి మహేష్,బోయిని లక్ష్మయ్య,కంది అంజయ్య,వరుకోలు తిరుపతి,కాశవేణి కనకయ్య,మహిళా కార్యకర్తలు బత్తిని రాజవ్వ,కుమ్మం రాజవ్వ పాల్గొన్నారు.

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఫామ్ 6, 6 ఏ, 7, 8 పెండింగ్ లో పెట్టవద్దని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయం డీఏఓ ఉమారాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ అభిమాని 11 సార్లు రక్తదానం

**ధర్మారం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**



మాజీ సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఖిలావనపర్తి గ్రామానికి చెందిన యువకుడు, కేసీఆర్ వీరాభిమాని సాగంటి నరేష్ రక్తదానం చేస్తూ వస్తున్నాడు. ఇప్పటి వరకు 11 సార్లు నరేష్ రక్తదానం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో నరేష్ రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఇది ఇలా కేసీఆర్ పై ఉన్న అభిమానంతో గత 12 సంవత్సరాల క్రితమే నరేష్ తన చేతిపై కేసీఆర్ పేరుతో కూడిన పచ్చబొట్టు వేయించుకుని తన అభిమానాన్ని చాటాడు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా పాఠశాలకు కుర్చీల విరాళం



**ముస్తాబాద్, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండలం మొఱ్ఱపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఈరోజు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఎనిమిది కుర్చీలను విరాళంగా అందజేశారు. పూర్వ విద్యార్థి మరియు భారత రాష్ట్ర సమితి మొఱ్ఱపూర్ యువ గ్రామ అధ్యక్షుడు భూక్య మధు నాయక్ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు మరియు పాఠశాలను సందర్శించే వారికి కూర్చోవడానికి సరైన సదుపాయాలు లేవని తెలుసుకున్న మధు నాయక్, కృతజ్ఞతార్ధంగా కుర్చీలను సమకూర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను విద్యాభ్యాసం చేసిన పాఠశాలకు అవసరమైన సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు రాజు నాయక్, ఉప సర్పంచ్ రవికుమార్, మాజీ సర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యులు నరహరి, నరసింహ, జిల్లా నరేష్, మోహన్, బట్టు పరశురాములు, పాఠశాల సంఘం అధ్యక్షురాలు భూక్య అనిత, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ముగింపు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17: (ప్రజాజ్యోతి)**

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా కొనసాగిన బాల బాలికల జిల్లా స్థాయి సీఎం కప్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివ్య దర్శనరావు, డివైఎస్ఓ అక్కపాక సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ ముందంజలో ఉండాలని, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి క్రీడాకారులు వెలువడేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు అతిథులు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేట బాధ్యులు శోభారాణి, జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణాకర్, ఒక అసోసియేషన్ కార్యదర్శి వేల్పుల కుమార్, మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీవాణి, సరోజా స్వరూప, సంధ్య, వెంకటేష్ విష్ణు, జావిద్, మాధవి, వెంకటేష్, అజయ్, కుమార్, రాజేందర్, ఇక్బాల్, అజ్జు, గెల్లు మధుకర్, సత్యం, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు

## కెసిఆర్ పుట్టిన రోజున ఆలయంలో పూజలు



**ధర్మారం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు సేవలు చిరస్మరణీయమణి ఆయన పుట్టినరోజు సందర్భంగా ఖిలావనపర్తి గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య అన్నారు. కెసిఆర్ ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో పార్టీ అధ్యక్షులు సామంతుల రవి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు పాకాల రాజయ్య, వార్డు సభ్యులు తాళ్ళపెల్లి భాస్కర్, జెంగిలి గట్టుస్వామి, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు మద్దునాల వెంకటేశం, నాయకులు కీసరి స్వామి, తొట్ల అనిల్, మోతె కనకయ్య, ఐలవేణి గణపతి, సిరికొండ కుమార్, గుజ్జెటి శ్రీనివాస్, గుజ్జెటి రాకేష్, మోతె అజయ్, మోతె ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి ):**

తెలంగాణ జాతిపిత...తెలంగాణ రాష్ట్ర సాధకులు... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు...భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కే. చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ముస్తాబాద్‌లోని శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆటో కార్మికులకు ఆరోగ్య బీమా కార్డులను అందజేసి, అన్నదానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## సిర్సపల్లిలో సినీ సందడి

### డెమో ఫిల్మ్ షూటింగ్‌తో కళకళలాడుతున్న గ్రామం



**వీణవంక, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

సిర్సపల్లి గ్రామ పరిసర ప్రాంతాలు గత ఐదు రోజులుగా సినీ వాతావరణంతో కళకళలా డుతున్నాయి. అమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై, వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన యువ దర్శకుడు జి.ఎస్. గౌతమ్ కృష్ణ దర్శకత్వంలో ఈ డెమో ఫిల్మ్ రూపొందు తోంది. వైవిధ్యమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై స్థానికుల్లో మంచి ఆసక్తి నెలకొంది. గ్రామంలోనే షూటింగ్ జరుగుతుండటంతో గ్రామస్తులు, ఆసక్తిగా చిత్రీకరణను తిలకిస్తున్నారు. చిత్రబృందం పనితీరు, సాంకేతిక నైపుణ్యం అందరినీ ఆకట్టుకుంటోంది. దర్శకుడు జి.ఎస్. గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, షూటింగ్ తుది దశకు చేరుకుందని, త్వరలోనే సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి అఖిల్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, కిరణ్ డ్రోన్ విజువల్స్‌ను అద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. నటీనటుల విషయానికి వస్తే, శ్రావణ్ మరియు అద్విక హీరో–హీరోయిన్లుగా నటిస్తున్నారు. కిషోర్, కార్తీక్, సురేష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ డెమో ఫిల్మ్ మంచి విజయాన్ని సాధించి, దర్శకుడు మరియు చిత్రబృందానికి మంచి గుర్తింపు తీసుకురావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గంట మైపాల్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కెసిఆర్ చేసిన సేవలకు చిరస్మరణీయమని, అయిన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో నడిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# సుల్తానాబాద్ మండలంలో వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం






**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మండలం పరిధిలోని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ పరిపాలనపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు ఈ శిక్షణను రెండు విడతలుగా ఏర్పాటు చేశారు. మొదటి బ్యాచ్‌కు ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు ఐదు రోజులపాటు 14 గ్రామాల వార్డు సభ్యులు హాజరవుతుండగా, రెండవ బ్యాచ్‌కు ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు మరో ఐదు రోజులపాటు 13 గ్రామాల వార్డు సభ్యులు పాల్గొంటారు. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేశారు. మెంత్రం 27 గ్రామపంచాయతీల ఉపసర్పంచులు మరియు వార్డు సభ్యులు కలిపి సుమారు 245 మంది పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. వార్డు సభ్యులకు సమగ్రంగా శిక్షణ అందించేందుకు నలుగురు శిక్షకులకు ముందుగా హైదరాబాద్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి అనంతరం మండలానికి పంపించారు. శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత సేవలందించడం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై వార్డు సభ్యులు అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పరిపాలనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తోపాటు సభ్యులు పలువురు పాల్గొన్నారు


## అప్పుల భారంతో కౌలు రైతు ఆత్మహత్య..

# అండగా నిలిచిన రైతు స్వరాజ్య వేదిక

### కుటుంబ సభ్యులకు 50వేలతో గేద అందజేత



**జమ్మికుంట, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు కనుమల్ల పోషెట్టి అప్పుల బాధతో 2023 జనవరి 11న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. భూమిని కౌలు తీసుకుని వరి, మక్కజొన్న పంటలు సాగు చేసిన ఆయనకు సరైన దిగుబడి రాకపోవడంతో సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు పేరుకు పోయాయి. అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్తా పానికి గురై ఈ దారుణ నిర్ణయం తీసుకున్నారు. మృతుడి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు పరామర్శించారు. వారి తరఫున రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ ద్వారా రూ.50,000 విలువ చేసే గేదెని కొనుగోలు చేసి అందించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి, ఐలయ్య మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల సరైన ఆదాయం అందక అప్పుల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ 194 ప్రకారం రైతు ఆత్మహత్య కుటుంబాలకు రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, త్రిసభ్య కమిటీ ద్వారా అర్హులైన కుటుంబాలను గుర్తించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు స్వరాజ్య వేదిక ఎల్లప్పుడూ రైతు కుటుంబాలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బి. ముక్క ఐలయ్య సమన్వయ కర్తలుగా వ్యవహరించగా, జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, ఇంజం చైతన్య, వంగా రామకృష్ణ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

### ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రూ.24 లక్షల వ్యయంతో కంటి శస్త్రచికిత్స విభాగానికి కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పనితీరును పరిశీలించారు. అత్యాధునిక పద్ధతుల్లో కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు ఉపయోగించే ఈ యంత్రాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లాలోనే మొదటిసారిగా ఏర్పాటు చేశామని తెలిపారు. అవసరమైన రోగులు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఆసుపత్రిలో యూరాలజీ, లాప్రోస్కోపిక్ సర్జరీ, హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్, టిఫా స్కానింగ్, రూట్ కెనాల్, నవజాత శిశు కేంద్రం, ఆర్థో, ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ, 2డీ ఎకో, డయాలసిస్, ఫాకో సర్జరీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పర్యటనలో అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్, కంటి నిపుణులు డా.సబిహా పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో. వ్యవసాయ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ , ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉంచాలని, అవసరానికి మించి అధికంగా యూరియా వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా పథకం కింద అర్హులైన రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఏ కారణం చేత మరణించినప్పటికీ వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా సొమ్ము వెంటనే అందుతుందని, ఈ పథకం అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతు నమోదు కార్యక్రమం (ఫార్మర్ రిజిస్టర్) క్రింద ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యే విధంగా చూడాలని, ఈ ప్రక్రియలో ఏదైనా రైతు పేరు నమోదు కాని పక్షంలో వారికి పీఎం కిసాన్ సమాన్ నిధి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం అందకుండా పోతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు మన రైతులకు తప్పనిసరిగా చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడ పోటీలలో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు




**గంగాధర, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 16 మరియు 17 తేదిలలోకరీంనగర్లో నిర్వహించిన పీఎం శ్రీ క్రీడా పోటీలలో గంగాధర మండల ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తాచటరు. ఖో ఖో బాలికల విభాగంలో, బాలుర ఖో ఖో విభాగంలో రెండవ, బాలుర వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి, బాలికల వాలీబాల్ విభాగంలో రెండవ బహుమతి, బాలికల కబడ్డీ విభాగంలో రెండవ బహుమతి మరియు 100 మీటర్ల బాలుర పరుగు పందెంలో రెండవ బహుమతిమరియు మూడవ బహుమతి ,100 మీటర్ల బాలికల పరుగు పందెంలో రెండవ బహుమతి లాంగ్ జంప్ బాలుర విభాగంలో మొదటి బహుమతి మరియు రెండవ బహుమతి, లాంగ్ జంప్ బాలికల విభాగంలో మూడవ బహుమతిసాధించారని గంగాధర మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు జే. నాగార్జున తెలిపారు. వీరిని గంగాధర మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మ మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అభినందించారు.

# రామగుండం తబిత ఆశ్రమంలో చంద్రశేఖర రావు పుట్టినరోజు



**రామగుండం, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** రామగుండం తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని తబిత అనాధాశ్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ దారంగుల కుమార్ 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఆధ్వర్యంలో బియ్యం పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ బొరాస మహిళా నాయకురాలు కౌశిక లత పాల్గొని కెసిఆర్ గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో. మద్దికుంట శంకర్ . శ్రీనివాస్ కుక్క గంగప్రసాద్. శివరాత్రి గంగాధర్. జరుపుల శ్రీను .కత్తెరమల్ల నర్సింగ్ .కలవల శ్రీనివాస్ ఉప్పరి లక్ష్మణ్ చిట్టి రాజశేఖర్ . రాకేష్ పాల్గొన్నారు

# ప్రారంభానికి ముస్తాబైన నూతన తహసిల్దార్ కార్యాలయం




**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూపాయలు 50 లక్షల నిధులతో నిర్మించిన. నూతన తహసీల్దార్ కార్యాలయం. ప్రారంభానికి ముస్తాబయింది. తహసిల్దార్ కార్యాలయం లేక. ప్రభుత్వ ఆసుపత్రిలో .పనిచేస్తున్న వైద్యుల కొరకు .నిర్మించిన. గృహాలను .ఇప్పటివరకు రెవెన్యూ .కార్యాలయానికి వాడుకున్నారు. దీనితో ఇరుకు గదుల్లో. కార్యాలయ నిర్వహణ ఇబ్బందిగా మారి. ప్రజలు పలు సమస్యలపై వచ్చితీవ్ర ఇబ్బందులకు. గురయ్యేవారు. చేసేవారు మండల కేంద్రంలో రెవెన్యూ. కార్యాలయం .లేకపోవడం ఏమిటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూ. తీవ్రంగా విమర్శించేవారు. ఎప్పుడు నూతన కార్యాలయం ఏర్పాటు చేస్తారో నని. ఎదురుచూస్తున్న మండల ప్రజల.ఆశలు తీరను న్నాయి. నిధులు మంజూరు చేసిన జిల్లా అధికారులకు. ప్రజా ప్రతినిధులకు. మండల ప్రజలు. ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు. తెలుపుతున్నారు.

# బొప్పాపూర్ పాఠశాల విద్యార్థులు "జూడో" లో సీఎం కప్‌కి ఎంపిక



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పియం శ్రీ పాఠశాల విద్యార్థులు సిరిసిల్లలో నిర్వహించిన జిల్లా స్థాయి 'జూడో' పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరచినందుకు వారిని రాష్ట్రస్థాయి" సీఎం కప్ "ఎన్నికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మధుమాలతి తెలిపారు. బుధ గురు వారాల్లో గచ్చిబౌలి స్టేడియంలో ప్రతిభ పాటలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. వారిని పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బోప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బృందం కోచ్ మార్వాడి సుదర్శన్, ఓరుగంటి రామకృష్ణ పాల్గొన్నారు.

# కొబ్బరి కాయలు పూజ సామాగ్రి అమ్మకం బహిరంగవేలం

## ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

జమ్మికుంట, ఫిబ్రవరి17 ( ప్రజాజ్యోతి ):



ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయల అమ్మకం, పూజ సామాగ్రి కొబ్బరి ముక్కలు పోగు చేయుటకు సీల్డ్ టెండర్ నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 18న బుధవారం ఉదయం 10 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించే సీల్డ్ టెండర్ ప్రక్రియకు ఆధార్ కార్డ్, 100రూపాయల బాండ్ పేపర్ తో హాజరుకావాలని సూచించారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనికీ లైసెన్స్ కొరకు ధరావత్ రెండు లక్షల రూపాయలు, కొబ్బరి ముక్కలు ప్రొగు చేసుకొనుటకు ధరవత్తు లక్ష రూపాయలుగా నిర్ణయించడం అయినదని రామారావు అన్నారు.టెండర్ కాలపరిమితి ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దేవస్థానం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ఈ టెండర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ప్రైమరీ స్కూల్ లెవెల క్విజ్ కాంపిటీషన్

వేములవాడ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

చందుర్తి,మండలం లోని ఉన్నత పాఠశాల లో 3,4,5 తరగతుల పాఠ్యాంశాల ఆధారంగా జరిగిన క్విజ్ పోటీలు సనుగుల, నర్సింగాపూర్, చందుర్తి ఉన్నత పాఠశాలలో క్విజ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ క్విజ్ పోటీలలో విజేతలుగా ప్రథమ స్థానం పి.ఎస్. బండ్లపల్లి, పెరుకవాడ, తిమ్మాపూర్ ద్వితీయ స్థానం పి.ఎస్. జోగాపూర్, మర్రిగడ్డ ఎస్సీ కాలని, నర్సింగాపూర్ ఎస్సీ కాలనీ తృతీయ స్థానం పి.ఎస్. కిష్టంపేట్, మర్రిగడ్డ ఎస్సీ కాలనీ, చందుర్తి పాఠశాలలు బహుమతులు పొందాయి ఈ సందర్భంగా మండల విద్యాధికారి వినయ కుమార్ మాట్లాడుతూ పిల్లల్లో శాస్త్రీయ దృక్పతాన్ని విజ్ఞాన కుతూహలాన్ని పెంపోందించడానికి పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి క్విజ్ పోటీలు ఎంతో అవసరమని అన్నారు అనంతరం విజేతలకు రేగొండ సత్యనారాయణ, సందరగిరి మల్లేషం, తక్కల్లపల్లి లచ్చిరెడ్డి మరియు మండల విద్యాధికారి వినయ కుమార్ బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకూరిముఖేష్. జలందర్ రెడ్డి, రఘుపతిరావు, ఎడ్ల కిషన్, కర్ర శ్రీదర్, నరేష్, లింగయ్య, శ్రీనివాస్, లచ్చయ్య, శ్రీలత, సుజాత, భాగ్యలక్ష్మి ప్రతిభా కనుకయ్య పాల్గొన్నారు



# గంభీరావుపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



గంభీరావుపేట మండల కేంద్రంతో పటు అన్ని గ్రామాలలోఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. గోరంట్ల గ్రామంలో మాజీ కేడిసిసి బి చైర్మన్ కొండూరి రవీందర్ రావు సాయిబాబా ఆలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కేసీఆర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎగదండి స్వామి, కరువారి శంకర్, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, బండి శ్రీమతి, చిలుక ప్రశాంత్ ,గోగు లింగం యాదవ్, శనిగరపు ఆనందం, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దవిని వెంకట యాదవ్, మాజీ జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గందయాడపు రాజు,వహీద్, కుతుబ్, సింగారపు నాగరాజ్ గౌడ్, బరుకుటం తిరుపతి, తో పటుపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అటవీశాఖ నోడల్ ఆఫీసర్ పర్యటన



రామగిరి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్, నోడల్ ఆఫీసర్ సి. శరవణన్ (ఐఎఫ్ఎస్) రామగుండం-3 ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా రామగిరి అతిథి గృహంలో ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధు-సూదన్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుండి వచ్చిన డిప్యూటీ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ డి. సంహిత, సైంటిఫిక్ ఆఫీసర్ నవీన్, సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఫర్గెన్, కాలేశ్వరం సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ బి. ప్రభాకర్ (ఐఎఫ్ఎస్), డీఎఫ్ఓ శివయ్య, ఎఫ్ఆర్ఓలు వినయ్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్, కౌన్సిలర్ వెన్నం రవీందర్--సుజాత, సలేంద్ర రాముల యాదవ్, మోబిన్, ఖదీర్ ఖాన్, కార్తీక్, బాల్సాని ఈశ్వర్ గౌడ్, తీగల సదయ్య, ముత్యాల రాజయ్య, సుంచు సది, జై, రామ్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, కాశిపాక వాసు, కానీ నరేష్, పల్లె మధు, ఖాదర్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బాలసాని నరేష్, ముత్యం లక్ష్మణ్, ధర్మపురి, ప్రేమ్ సాగర్, కిట్టు యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వేములవాడ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):



వేములవాడ పట్టణంలో టిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత తొలిముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు అందరు కలిసి భీమేశ్వరాలయంలో కోడెమొక్కు ను చెల్లించుకొన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కేసీఆర్ ఉండాలని భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు.మనోహర్,రెడ్డి,మాదాడి.గజానందరావు,వెంగళ.శ్రీకాంత్ గౌడ్, నిమ్మ శెట్టి.విజయ్, రాజు, గూడూరు. మధు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు.

# నిరుపయోగ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకు అందించాలి

ముస్తాబాద్, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి):



ముస్తాబాద్ మండల్ కొండాపూర్ గ్రామంలో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో తక్షణమే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు గుంటి వేణు డిమాండ్ చేశారు. గ్రామంలో నిర్మించిన ఇళ్లు ఖాళీగా ఉండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన మరమ్మతులు చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను బాగు చేసి పేద ప్రజలకు అందించాలని ఆయన అన్నారు.

# శాతవాహన బీ ఫార్మసీలో బంగారు పతకానికి విరాళం

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి )



శాతవాహన విశ్వవిద్యాలయం లోని బీ ఫార్మసీ కోర్సునకు రాబోయే విద్యాసంవత్సరం నుండి బంగారు పతకం కొరకు 2 లక్షల రూపాయల చెక్కును విశ్వవిద్యాలయ ఇంజనీరు తులశబ్ద ప్రకాష్ రావు తన తల్లి కీ.శే. తుల అనసూయ స్మారకంగా బంగారు పతాకాన్ని విరాళంగా ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ కు అందజేశారు. విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నగదును ఫిక్స్ డిపాజిట్ చేయగా వచ్చిన వడ్డీతో బంగారు పథకాన్ని కోర్సులో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థికి అందజేస్తామని తెలిపారు. ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ప్రతిభకు పట్టం కట్టడానికి బంగారు పథకాలను బహుకరించడానికి ముందుకు రావటం ఎంతో అభినందించదగ్గ విషయమని దాతలు ఎవరైనా తమకు నచ్చిన కోర్సులలో ఎవరి పేరు మీదైనా బంగారు పథకాన్ని విరాళంగా ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి సతీష్ కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా కె శ్రీశైలం, ఫార్మసీ విభాగాధిపతి డా పి క్రాంతిరాజు, సహాయ రిజిస్ట్రార్ వై కిషోర్ తదితరులు పాల్గొన్నారు.